www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 187 | హైదరాబాద్ | గురువారం | 30-10-2025 | పేజీలు: 06 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## హారీష్ రావును పరామర్శించిన టీపీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, సిద్దిపేట పవర్

పితృవియోగంతో బాధ పడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావుని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. బుధవారం హరీష్‌రావు నివాసానికి వెల్లిన మహేష్‌కుమార్‌గౌడ్‌హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. హరీష్‌రావు కుటుంబ సభ్యులకు మహేష్ కుమార్ గౌడ్ తన సానుభూతిని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ వెంట మాజీ ఎంపీ మధు యాష్కీ కూడా ఉన్నారు.



# ఇందిరమ్మకు ఇసుక ట్యాక్సీ

'మన ఇసుక వాహనం'యాప్‌తో అనుసంధానం

యాప్‌లో బుక్ చేస్తే ఇంటికే ఉచితంగా ఇసుక

రవాణా చార్జీలు అధికంగావసూలు చేయకుండా చర్యలు

గృహనిర్మాణ సంస్థ ఎండీ గౌతమ్ వెల్లడి



హైదరాబాద్, సిద్దిపేట పవర్

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇసుక కోసం ఇబ్బందులు పడకుండా ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే ఇంటికే ఇసుక వచ్చే విధానాన్ని గృహనిర్మాణ శాఖ సిద్ధం చేసింది. తెలంగాణ గనుల శాఖ కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ గతంలో రూపొందించిన 'మన ఇసుక వాహనం'యాప్‌ను ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనుసంధానించారు. ఇందులో ఉన్న సాంకేతికపరమైన అవాంతరాలను గుర్తించి, దాన్ని మరింత మెరుగ్గా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ యాప్‌లో ఆయా గ్రామాల్లోని ట్రాక్టర్ల వివరాలను అనుసంధానించారు. ఇందిరమ్మ లబ్దిదారులు ఆ యాప్‌లో ఇసుక లోడ్ బుక్ చేసి, వాహన రవాణా చార్జీని ఆన్‌లైన్‌లో చెల్లించగానే, ఆ ఊరికి సంబంధించి యాప్‌లో ఉన్న వాహనం వెళ్లి ఇసుకను తెచ్చి లబ్దిదారుకు అందిస్తుంది. ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. కేవలం ఇసుక రీచ్/ఇసుక బజార్/ఇసుక డంప్ నుంచి ఇసుకను తరలించే ట్రాక్టర్‌కు రవాణా ఖర్చులు చెల్లిస్తే సరిపోతుంది. ట్రాక్టర్ యజమానులు తోచినంత డిమాండ్ చేసే వీలు లేకుండా రవాణా చార్జీలను కూడా అధికారులే ఖరారు చేసి యాప్‌లో నిక్షిప్తం చేశారు. ఇసుక బుక్ చేసుకున్న లబ్దిదారు ఇల్లు ఇసుక బజార్ నుంచి ఎంత దూరం ఉందో... దానికి తగ్గ చార్జీ ఆటోమేటిక్‌గా యాప్‌లో తెలుస్తుంది. ఆ మొత్తాన్ని చెల్లించి ఇసుక పొందే ఏర్పాటు చేస్తున్నట్టు గృహనిర్మాణ సంస్థ ఎండీ గౌతమ్ తెలిపారు. ఇసుక పక్కదారి పట్టకుండా లబ్దిదారు బుక్ చేయగానే

...మిగతా 2లో



# ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో కుండపోత వర్షాలు

విధ్వంసం సృష్టించిన మొంథా తుఫాన్..

వరంగల్ నగర వీధుల్లో వరద నీరు, రవాణా అంతరాయం

ఆరు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్

ఖమ్మం-మహబూబాబాద్ రహదారి తాత్కాలికంగా మూసివేత

భారీ సంఖ్యలో రైళ్లు రద్దు చేసిన రైల్వే శాఖ..

ఏపీ, తెలంగాణలోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు..

25 రైల్వే స్టేషన్లలో హెల్ప్ లైన్ ఏర్పాటు

హైదరాబాద్, సిద్దిపేట పవర్

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణలోని అనేక జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారి మీదుగా వరద నీరు భారీగా చేరింది. ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఆ రహదారిని తాత్కాలికంగా మూసివేశారు.వరంగల్ నగరంలోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి కాలనీ, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్ రోడ్, బట్టలబజార్ ప్రాంతాల్లో రోడ్లపైకి వరద నీరు చేరింది. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా నీరు నిలిచిపోవడంతో వాహన రాకపోకలు కష్టంగా మారాయి. ముఖ్యంగా శివనగర్ ప్రాంతంలో రహదారిపై నీరు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరంగల్ బస్టాండ్

...మిగతా 2లో



## బీసీల జీవితాలతో చెలగాటమొద్దు

ఐక్యత లేకపోవడం వల్లే ఇతరులకు అధికారం

ఇక ఇది ఎన్నో రోజులు నడవదు

బీసీల్లో చైతన్యం వచ్చింది

రాజ్యాధికారం వచ్చేంతవరకు ఇది ఆగదు

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, సిద్దిపేట పవర్

బీసీల్లో ఐక్యత లేకపోవడం వల్లే ఒకరిని దించి మరొకరిని అధికారంలో కూర్చోబెడుతున్నామని, దానికి మాత్రమే బీసీలు పనికి వస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. రవీంద్ర భారతిలో తెలంగాణ సగర సంఘం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవాన్ని


...మిగతా 2లో

## ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు విడుదల

ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు వెంటనే విడుదల చేయండి

2022 నుంచి నేటి వరకు మొత్తం బకాయిలు క్లియర్ చేయండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం




## అజారుద్దీన్‌కు మంత్రి పదవి... రేపు ప్రమాణ స్వీకారం?

మంత్రి వర్గ విస్తరణకు అధిష్టానం నుంచి అనుమతి!

ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం

ఇంకా ఆమోదం తెలపని గవర్నర్

మంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ ఆమోదం!




## ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

మొంథా ప్రభావం అధికంగా

ఉన్న జిల్లాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై

హైడ్రా, జీహెచ్ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, సిద్దిపేట పవర్

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని

...మిగతా 2లో



## దండుపాళ్యం బ్యాచ్ అంటే దంచికొడతాం

బోరబండ డివిజన్‌లో

సీతక్క విస్తృత ప్రచారం

బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారంపై

సీతక్క తీవ్ర స్థాయిలో స్పందన

నవీన్ యాదవ్ పక్కా

లోకల్ నేత అని సీతక్క స్పష్టం




## ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్

ఓట్ల కోసం మోదీ ఏమైనా చేస్తారని విమర్శ

ఛఠ్ పూజ సమయంలో మోదీ స్విమ్మింగ్

పూల్‌లో స్నానం చేశారని ఆరోపణ

పారిశ్రామికవేత్తల కోసమే మోదీ

పనిచేస్తున్నారని ఫైర్

దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ

బీహార్‌లో డబుల్ ఇంజన్

ప్రభుత్వాన్ని కూల్చాలని పిలుపు

...మిగతా 2లో





# ఇందిరమ్మకు ఇసుక ట్యాక్సీ

మొదటిపేజీ తరువాయి



వన్‌టైం బార్ కోడ్ జనరేట్ అవుతుంది. దాన్ని స్కాన్ చేస్తేనే ఇసుక తరలింపు సాధ్యమవుతుందని, ఇది అక్రమాలకు కళ్లెం వేస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. ఇసుక రీచ్‌లు దూరంగా ఉండే ప్రాంతాల్లో ఇసుక బజార్‌లు ఏర్పాటు చేసి ఇసుకను అందుబాటులో ఉంచుతున్నట్టు వెల్లడించారు.

**నిబంధనల మేరకే కట్టాలి..**

ఇందిరమ్మ ఇళ్ల విస్తీర్ణం 400 చ.అ.కు తగ్గకుండా, 600 చ.అ.కు పెరగకుండా ఉండేలా నిబంధన విధించామని, మేస్త్రీలు కూడా ఇంటి పైకప్పును అదే విస్తీర్ణంలో నిర్మించాలని గౌతమ్ సూచించారు. కొందరు పైకప్పును ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించి ఎక్కువ చార్జీలు డిమాండ్ చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో గతంలో డబుల్ బెడ్‌రూమ్ పథకంలో భాగంగా నిర్మించిన కాలనీలు కొన్ని ఖాళీగా ఉన్నాయని, వాటిని లబ్ధిదారులకు అలాట్ చేసినా అక్కడ ప్రభుత్వ పాఠశాలలు లేక వెళ్లటం లేదని తెలిపారు. అలాంటి చోట్ల బడులు ఏర్పాటు చేస్తున్నారని, త్వరలో లబ్ధిదారులు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకోని లబ్ధిదారులకు ఇళ్ల మంజూరీని రద్దు చేయబోమని హామీ ఇచ్చారు. అలాంటి వారు స్వయంసహాయక బృందాల్లో ఉంటే రుణాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 22 వేల మందికి రూ.236 కోట్లు మంజూరు చేసినట్టు వెల్లడించారు. జన్‌ధన్ ఖాతాలు, తపాలా శాఖ ఖాతాల నగదు నిల్వపై పరిమితి ఉన్నందున ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులో సమస్యలు వస్తున్నాయని, వారు బ్యాంకులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.25 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.2,526.12 కోట్లు చెల్లించినట్టు వివరించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, సీనియర్ కన్సల్టెంట్ ఈశ్వరయ్య, జీఎంలు శ్రీదేవి, మమత తదితరులు పాల్గొన్నారు.

# దండుపాళ్యం బ్యాచ్ అంటే దంచికొడతాం

- **బోరబండ డివిజన్‌లో సీతక్క విస్తృత ప్రచారం**
- **బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారంపై సీతక్క తీవ్ర స్థాయిలో స్పందన**
- **నవీన్ యాదవ్ పక్కా లోకల్ నేత అని సీతక్క స్పష్టం**

హైదరాబాద్, సిద్దిపేట పవర్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఆమెకు అప్పగించిన బోరబండ డివిజన్‌లో మంగళవారం పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారానికి తెరదించాల్సిన సమయం వచ్చిందని సీతక్క వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో ఉన్న రౌడీ షీటర్లు ఇప్పుడు మంచివాళ్లుగా మారిపోయారా? అని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై పదే పదే రౌడీ షీటర్ అన్న ముద్ర వేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. నవీన్ యాదవ్ పక్కా లోకల్ నాయకుడు, ఆయన గెలుపును ఎవ్వరూ ఆపలేరని ఆమె వ్యాఖ్యానించారు.

"పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏమి సాధించలేకపోయారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చింది. ఇకపై మా కేబినెట్‌ను 'దండుపాళ్యం బ్యాచ్' అని పిలిస్తే ఊరుకోం.. గట్టిగా సమాధానం ఇస్తాం" అని సీతక్క హెచ్చరించారు. ఇక మరోవైపు, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని పూర్తి స్థాయిలో వేగవంతం చేసింది. నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా మంత్రులు, ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించగా, వారు పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించనున్నారు.

# 8 జిల్లాలకు రెడ్ అలర్ట్





మొదటిపేజీ తరువాయి

పరిసరాలు చెరువును తలపించే స్థితికి చేరాయి.

భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం ప్రజలు 79819 75495 నంబర్ ద్వారా సంప్రదించాలని అధికారులు సూచించారు. వరంగల్ జిల్లాలోని కల్లెడ్ ప్రాంతంలో అత్యధికంగా 34 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ తాజా హెచ్చరికల ప్రకారం హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదనంగా, ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు ప్రకటించబడ్డాయి. ఖమ్మం-మహబూబాబాద్ జిల్లాల మధ్య ఉన్న వాల్యాతండా సమీప వంతెన వద్ద ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద తీవ్రత పెరగడంతో అధికారులు రెండు జిల్లాల మధ్య రాకపోకలను సాయంత్రం నుంచి నిలిపివేశారు. ప్రస్తుతం పలు జిల్లాల్లో వరద పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను నివారించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి...
# రేపు ప్రమాణ స్వీకారం?

- **మంత్రి వర్గ విస్తరణకు అధిష్ఠానం నుంచి అనుమతి!**
- **ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం**
- **ఇంకా ఆమోదం తెలపని గవర్నర్**
- **అయినప్పటికీ మంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ ఆమోదం!**

హైదరాబాద్, సిద్దిపేట పవర్

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించినట్టు తెలుస్తోంది. రేపు తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగనుందని, ఆయన మంత్రిగా ప్రమాణం చేస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం నుంచి అనుమతి లభించినట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గంలో 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం 15 మంది మంత్రులు ఉన్నారు. మరో ముగ్గురికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మైనార్టీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మంత్రిగా అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. అజారుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు ఆసక్తి చూపినప్పటికీ, ఆయనకు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాంల పేర్లను ఎంపిక చేసి, గవర్నర్ ఆమోదం కోసం పంపింది. గవర్నర్ ఇంకా ఆమోదం తెలపాల్సి ఉంది. అయినప్పటికీ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఏఐసీసీ ఆమోదం తెలిపినట్లు సమాచారం.





## ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.

రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

# ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు విడుదల

- **2022 నుంచి నేటి వరకు మొత్తం బకాయిలు క్లియర్ చేయండి**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

హైదరాబాద్, సిద్దిపేట పవర్

పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీ స్కాలర్షిప్ బకాయిలు 303 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. 2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించారు.

నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపింది. ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారు. గత ప్రభుత్వ కాలం నుంచి ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఓవైపు ఓవర్సీస్ స్కాలర్షిప్ అందక మరోవైపు అమెరికా, యూకే వంటి దేశంలో కొత్త కొత్త ఆంక్షలతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమైంది. ఆయా దేశాల్లో గతంలో మాదిరిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ రోజురోజుకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగుతుంది. ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమస్యను ప్రాధాన్యత అంశంగా భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో డిప్యూటీ సీఎం ఆదేశాలతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి విద్యార్థి సుమారు 20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో తమ బిడ్డలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, తమ ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రానికి, దేశానికి తిరిగి అర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని ఆశాభావంతో ఉన్నట్టు ఓవర్సీస్ విద్యార్థులు తెలిపారు.

# బీసీల జీవితాలతో చెలగాటమొద్దు

మొదటిపేజీ తరువాయి

బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక ఇది ఎన్నో రోజులు నడవబోదని, బీసీల్లో చైతన్యం వచ్చిందని, రాజ్యాధికారం వచ్చేంత వరకు ఇది ఆగదని పేర్కొన్నారు. జెండాలు, ఎజెండాలు లేకుండా రాష్ట్ర సాధన ఎజెండా కోసం అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు పనిచేశాయని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన ఏకైక అజెండాగా అన్ని పార్టీలను ఏకం చేసే రాజకీయ వేదికను తయారు చేయాలని కోరారు. బ్రాహ్మణ, వైశ్య లాంటి ఒకటి రెండు కులాలు మాత్రమే దేశమంతా ఒకటే కులంగా కొనసాగుతున్నాయని, కొన్ని కులాలు మన రాష్ట్రంలో బీసీలైతే మరో రాష్ట్రంలో ఎస్సీ కులాల కిందికి వస్తున్నాయన్నారు. కేంద్రం జన గణన చేస్తానని ప్రకటించిందని, దేశవ్యాప్తంగా జన గణన జరగాల్సిందేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జీవితాలతో చెలగాటమాడవద్దని హెచ్చరించారు. మోసం చేయాలని చూస్తే అదే ఉచ్చులో చిక్కుకుని గిలగిలలాడక తప్పదని హెచ్చరించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని విమర్శించారు.



## చివరి చూపు కోసం ఎదురు చూపు

- **చివరి చూపు కోసం ఎదురు చూపు**
- **కొమురవెల్లి వాసి దుబాయ్ లో మృతి**

**కొమురవెల్లి, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్)**




కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొయ్యడ ఎల్లయ్య (57) గత సంవత్సరం బతుకుదెరువు కోసం దుబాయ్ కి వెళ్ళాడు..ఈ నెల 25 న కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడిన ఎల్లయ్య మళ్ళీ కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. ఈ నెల 27 న కుటుంబ సభ్యులకు ఎల్లయ్య చనిపోయినట్టు సమాచారం ఇచ్చారు, అప్పటి నుండి కుటుంబ రోదనలు మిన్నంటాయి..కనీసం చివరి చూపు అయినా చూపించాలి అని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు...

### కిమ్స్ సన్ షైన్ బేగంపేట లో
## వరల్డ్ స్ట్రోక్ డే అవేర్నెస్

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్ ):**

వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా బేగంపేట్‌లోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్ట్రోక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు స్ట్రోక్ లక్షణాలను త్వరగా గుర్తించి వెంటనే స్పందించాలని సూచించారు. స్ట్రోక్ అనేది అత్యవసర వైద్య పరిస్థితి అని, ప్రతి నిమిషం విలువైనదని వారు తెలిపారు. మెదడులో రక్తప్రసరణ అడ్డంకి ఏర్పడినప్పుడు కణాలు కేవలం కొన్ని నిమిషాల్లో చనిపోతాయని, అటువంటి సమయంలో సమీపంలోని స్ట్రోక్ రెడీ హాస్పిటల్‌కి రోగిని వెంటనే తీసుకెళ్లడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు పేర్కొన్నారు. స్ట్రోక్ సమయంలో చూపు మందగించడం, ముఖం వంగిపోవడం, ఒక చేతి లేదా కాలు బలహీనంగా మారడం, మాటల్లో స్పష్టత లేకపోవడం వంటి లక్షణాలు అకస్మాత్తుగా కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు. స్ట్రోక్ ప్రారంభమైన మొదటి గంట "గోల్డెన్ అవర్"లో చికిత్స ప్రారంభించడం మెదడు పనితీరును కాపాడడంలో కీలకమని సీనియర్ న్యూరో ఫిజీషియన్ డా. సి.హెచ్. గోపాల్ తెలిపారు. సమయానికి చికిత్స అందిస్తే లక్షల సంఖ్యలో మెదడు కణాలను రక్షించవచ్చని కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డా. వినోద్ కుమార్ అన్నారు. క్లోట్ బస్టింగ్ మందులు లేదా మెకానికల్ థ్రాంబెక్టమీ ద్వారా రక్తప్రవాహాన్ని పునరుద్ధరించి రోగి ప్రాణాలను రక్షించవచ్చని డా. నివేదిత సాయి చంద్ర పేర్కొన్నారు. అత్యవసర సదుపాయాలు, 24 గంటల సీటీ, ఎంఆర్ఐ సౌకర్యాలు, శిక్షణ పొందిన వైద్య బృందాలు ఉన్న స్ట్రోక్ రెడీ ఆసుపత్రులు త్వరిత చికిత్స ప్రారంభించగలవని, దీని వల్ల రోగి త్వరగా కోలుకునే అవకాశం పెరుగుతుందని వైద్యులు తెలిపారు.



## నేడు పాఠశాలలకు సెలవు

- **జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచన**

**దుబ్బాకసిద్దిపేట పవర్ అక్టోబర్ 29 అక్టోబర్ 2025.**



జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు రేపు 30.10.2025 నాడు సెలవు ప్రకటించామని జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పౌర సంబంధాలు అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీచేయనైనది

# ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

- **ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ**
- **ఓట్ల కోసం మోదీ ఏమైనా చేస్తారని విమర్శ**
- **ఛఠ్ పూజ సమయంలో మోదీ స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారని ఆరోపణ**
- **పారిశ్రామికవేత్తల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఫైర్**
- **దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ**
- **బీహార్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కూల్చాలని పిలుపు**

**బీహార్, సిద్దిపేట పవర్**



బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రచార వేగాన్ని పెంచారు. బుధవారం నాడు ముజఫర్‌పూర్‌లోని సక్రా నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి ప్రజల బాధల కన్నా ఓట్లే ముఖ్యమని ఆయన ఆరోపించారు. వర్షంలోనూ ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్ గాంధీ, "నరేంద్ర మోదీకి ఓట్లు తప్ప మరేదీ పట్టదు. మీరు ఓటు వేస్తామని చెప్పండి, ఆయన వేదికపై డ్యాన్స్ చేయమన్నా చేస్తారు. ఓట్లు పొందడానికి ఆయన ఏదైనా చేయగలరు" అని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోదీ మతపరమైన మనోభావాలను వాడుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. "ఛఠ్ పూజ సమయంలో ప్రజలు యమునా నదిలో స్నానాలు చేస్తూ పూజలు చేస్తుంటే, మోదీ మాత్రం తన కోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారు. దీన్నిబట్టి బీహార్ ప్రజల విశ్వాసాలతో ఆయనకు సంబంధం లేదని, కేవలం మీ ఓట్లు మాత్రమే కావాలని స్పష్టమవుతోంది" అని విమర్శించారు. ప్రధాని మోదీ పేదల కోసం కాకుండా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎన్నికల తర్వాత నరేంద్ర మోదీ రైతులు లేదా పేదలతో కనిపించరు. ఆయన చిన్న పరిశ్రమలను నాశనం చేసి, కేవలం పారిశ్రామికవేత్తలకే లబ్ధి చేకూరుస్తున్నారు. మా కల 'మేడ్ ఇన్ చైనా' కాదు, 'మేడ్ ఇన్ బీహార్' వస్తువులను చూడటం" అని అన్నారు.ఈ సభలో రాహుల్ గాంధీతో పాటు మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ కూడా పాల్గొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలను మోసం చేసిన ఎన్డీయే 'డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని' కూకటివేళ్లతో పెకలించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బీహార్‌లో విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని రాహుల్ అన్నారు. "బీహార్‌లో విద్యకు అర్థం లేకుండా పోయింది. పేపర్ లీక్‌లు కష్టపడి చదివిన యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీహారీలు అప్పులు చేసి విద్య, ఉద్యోగాల కోసం వలస వెళ్లాల్సి వస్తోంది. ఢిల్లీలోని ఎయిమ్స్ ఫ్లైఓవర్ కింద వారు బతుకు పోరాటం చేయడం మనం చూడవచ్చు," అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. "మేం కులగణన డిమాండ్ చేశాం, కానీ మోదీ, బీజేపీ మౌనంగా ఉన్నాయి. వారు సామాజిక న్యాయానికి వ్యతిరేకం. నితీశ్ కుమార్ పూర్తిగా బీజేపీ నియంత్రణలో ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం వచ్చింది. మేం ప్రతి కులానికి, ప్రతి మతానికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లలో బిహార్‌లో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మూర్తి రాజేందర్ రెడ్డి విరాళం..

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 29ప్రతినిధి**



దుబ్బాక పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి చేర్వపూర్ వార్డుకు చెందిన మూర్తి రాజేందర్ రెడ్డి దంపతులు 1,25,000 రూపాయలను అయ్యప్ప ఆలయ చైర్మన్ చింత రాజు గుప్తకు అందజేశారు . ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో ఎంతోకొంత ఆలయాల నిర్మాణాలకు సహకారం చేసినప్పుడే మానవ జీవితానికి సార్ధకత ఉంటుందన్నారు. జన్మనిచ్చిన గడ్డపైన శ్రీధర్మశాస్త్ర ఆలయాన్ని నిర్మించడం అందులో తాను పాలుపంచుకోవడం పూర్వ జన్మ సుకృత ఫలమన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మూర్తి రాజేందర్ రెడ్డి 2500 స్క్వేర్ ఫీట్ల గ్రానైట్ ను ఆలయానికి అందించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజేందర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వీరి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు ..

## మద్యం సేవించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 29 ప్రతి నిది**

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి 10 వేల రూపాయల జరిమానా విధించడం లేదా ఆరు నెలలు జైలు శిక్ష అమల్లోకి రావడం జరిగింది మరియు ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుంది మద్యం సేవించి రెండవసారి వాహనం నడుపుతూ పట్టుపడితే 15 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది జరిమానా డబ్బులు కట్టని వారికి, జైలు శిక్ష విధించడం జరుగుతుంది

**ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండదు**

**దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్ఈ**

సందర్భంగా దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 10 వేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం, రెండవసారి మద్యం సేవించి వాహనం నడిపే వారిపై 15 వేల రూపాయల జరిమానా, కట్టని వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు, మరియు మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు, తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మరియు సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి. పై నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందనిప హెచ్చరించారు.



# వరల్డ్ స్ట్రోక్ డే



- **యశోద హాస్పిటల్స్ లో అవేర్నెస్**

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**

వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా బుధవారం సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రధాన అతిథిగా హాజరై, యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ — "బ్రెయిన్ స్ట్రోక్ అనేది మెదడుకు రక్తప్రసరణకు అంతరాయం కలిగినప్పుడు సంభవించే అత్యవసర పరిస్థితి. దీని సంకేతాలను వెంటనే గుర్తించడం, తక్షణ వైద్య సహాయం పొందడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు" అని తెలిపారు. గత మూడు దశాబ్దాల్లో భారతదేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు 50%కు పైగా పెరిగాయని, వాయు కాలుష్యం, జీవనశైలి మార్పులు, ఒత్తిడి, మధుమేహం వంటి కారణాలు దీనికి దోహదమని పేర్కొన్నారు. అలాగే స్ట్రోక్ సాధారణ లక్షణాలుగా — ఆకస్మిక బలహీనత, ముఖం లేదా చేయి తిమ్మిరి, మాట్లాడటంలో ఇబ్బంది, చూపు మందగించడం, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు ఉంటాయని, వీటిని గమనించగానే వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ — "బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సలో యశోద హాస్పిటల్స్ అత్యాధునిక 'మెకానికల్ థ్రోంబెక్టమీ' విధానాన్ని ప్రవేశపెట్టింది. రక్త నాళాలలో ఏర్పడిన గడ్డలను తొలగించి మెదడుకు రక్తప్రసరణను పునరుద్ధరించే ఈ సాంకేతికత ద్వారా అనేకమంది రోగులు తిరిగి సాధారణ జీవితాన్ని గడపగలుగుతున్నారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన 24 గంటల లోపు ఈ చికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి" అని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఆర్. ఎన్. కోమల్ కుమార్, న్యూరో సర్జన్ డాక్టర్ అయ్యాదురై, సికింద్రాబాద్ యశోద యూనిట్ హెడ్ డాక్టర్ విజయ్ కుమార్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి మరణించిన విషయా తెలుసుకొని పరామర్శించారు

- **దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 29 ప్రతినిధి**



సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణించిన విషయాన్ని తెలుసుకొని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలసి దుబ్బాక జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి. నాయకులు కొత్త కిషన్ రెడ్డి. కౌన్సిలర్ ఆశ యాదగిర గన్నె భూమి రెడ్డి. కె ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత రజినీకాంత్ రెడ్డి.పెద్ద చికోడుమాజీ తాజా శ్రీనివాస్. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్సా కృష్ణ. ఆశ ముత్యం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి తన్నీరు సత్యనారాయణ రావు ఆత్మకు చేకూర్చాలని వారు కోరారు

## పేదింటి పెళ్లికి ఆర్థిక ఇబ్బందులు

**చేర్యాల, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి మంగళి తిరుపతి రమ దంపతుల కూతురు శృతి వివాహం వచ్చే నెల 7 న నిశ్చయం అయింది..కడు పేదరికంలో ఉన్న వీరి కుటుంబం, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న వీరు వివాహం చేయాలి అంటే చాలా కష్టతరంగ మారింది..దాతల ఆర్థిక సాయం కోసం నవ వధువు మరియు ఆ కుటుంబం వేచి చూస్తున్నది..7981538507 ఎవరైనా దాతలు ఉంటే ఆ నంబర్ కి కానీ లేదా వారే వచ్చి ఆ కుటుంబానికి అందించి అండగా నిలబడాలని ఆ కుటుంబం వేడుకుంటున్నది..ఇప్పటికే KRR చారిటబుల్ ట్రస్ట్ అధినేత కరెడ్ల రాజేశ్వర్ రెడ్డి 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందించారు..



## కార్తీక మాసం బొమ్మల కొలువు సూపర్...

- **గత 50 ఏండ్లుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్న సుశీలమ్మ**

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్ ):**

కార్తీక మాసం వేళ మల్కాజిగిరి, మిర్జాలగూడలోని భావిగడ్డ సుశీలమ్మ (80) ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంటోంది.1978లో కేవలం మూడు బొమ్మలతో ప్రారంభించిన ఈ సంప్రదాయాన్ని ఆమె 50 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు.తిరుమల, అయోధ్య, కైలాసం, పల్లె జీవనం, శుభకార్యాలు వంటి దృశ్యాలను బొమ్మల రూపంలో చూపించారు. ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ మోడల్ కూడా ఆకర్షణగా నిలిచింది.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నోముల సందర్బంగా వందలాది బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువుతో ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది అని సుశీలమ్మ మనవరాళ్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో భావిగడ్డ మురళీధర్, అమృత, వెంకటేష్, రాజేశ్వరి, దేవేందర్ కుమార్, మాధవి దంపతులు పాల్గొన్నారు.





## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

- **నవంబర్ 1న ఛలో హైదరాబాద్ కు తరలిరావాలి**
- **ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని జగదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జగదేవపూర్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు.ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుని అరెస్ట్ చేసేంత



వరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాది పిలుపు మేరకు నవంబర్ 1న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి పైస స్వామి,ఎమ్మార్పీఎస్ తిగుల్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక నర్సింలు, దౌలాపూర్ గ్రామ అధ్యక్షులు ముక్కెర నాగరాజు, జంగారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు నర్సిములు గ్రామ అధ్యక్షులు కడప కుమార్ వట్టిపల్లి గ్రామ అధ్యక్షులు కుమార్, వి హెచ్ పి యస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పోసాన్ పల్లి సాయిలు, పోసాన్ పల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ రోగి సహాయకుల విశ్రాంతి భవన నిర్వాహణకు చేయూత

- **నిత్యవసరాలు, బ్లాంకెట్లు అందచేసిన ఎస్‌బీఐ లేడీస్ క్లబ్**

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 ( సిద్దిపేట పవర్ ):**

గాంధీ ఆస్పత్రిలోని జనహిత సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న రోగి సహాయకుల విశ్రాంతి భవనాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేడీస్ క్లబ్, హైదరాబాద్ సభ్యులు బుధవారం సందర్శించారు. షెల్టర్ హోమ్‌లో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ ఆశ్రమంలో అన్ని సౌకర్యాలు సమృద్ధిగా ఉన్నాయని, భద్రతతో పాటు ఉచిత వసతి, మూడు పూటలా రుచికరమైన భోజనం అందుతున్నాయని తెలిపారు.జనహిత సేవా ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమాలను ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా వారు రూ. 1,50,000 విలువైన నిత్యవసర వస్తువులు మరియు మహిళలకు బ్లాంకెట్లను అందజేశారు.ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహ మూర్తి, ట్రస్టీలు నందకుమార్, శ్రీదేవి, వెంకట్ లు పాల్గొని ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రతినిధులను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.




## వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి

**చేర్యాల, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల గాంధీ ఏరియాలో ఈ రోజు కురిసిన భారీ వర్షం కారణంగా సిద్ధిపేట-జనగామ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. రహదారి పై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, ఎస్ఐ నవీన్ స్వయంగా రోడ్డుపైకి వచ్చి వర్షంలోనే ట్రాఫిక్‌ను నియంత్రించారు.ఈ సందర్భంగా వారు వాహన దారులు అప్రమత్తంగా ఉండాలి అని, అత్యవసరం అయితేనే బయటికి రండి అని లేని పక్షంలో రావొద్దు అని సూచించారు..




## బాధిత కుటుంబాలను పరామర్శించిన డిబిఎఫ్ నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

దౌల్తాబాద్ తాజీ మాజీ ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్ గౌడుగుపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి కుటుంబాలను పరామర్శించడం జరిగిందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం గౌడుగుపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి తండ్రి, సూరంపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీపీ గంగాధరి సంధ్యా రవీందర్ అత్తమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరంపల్లి గ్రామానికి చెందిన దౌల్తాబాద్ మండల తాజా మాజీ ఎంపీపీ గంగాధరి సంధ్యా రవీందర్ అత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అలాగే గౌడుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి తండ్రి మద్దెల పోచయ్య అనారోగ్యంతో బాధపతుడు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. ఇద్దరు మృతి చెందడం బాధాకరమని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు ఇమ్మానుయేల్ , గజ్వేల్ రామచంద్రం, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, సామాజిక కార్యకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అవస్థలు పడుతున్నారని రైతులు పంటలు తడిచిపోయే ప్రమాదం ఉందని, వరి పంటలు కోతలు ఎవరు మొదలు పెట్టవద్దన్నారు. ప్రజలు, మహిళలు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెరువులు కుంటలు నిండుకుండలాగా ఉన్నాయని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని, గ్రామాలలో వ్యవసాయ పొలాలకు పనులకు వెళ్లిన రైతులు ఇంటికి త్వరగా తిరిగి రావాలన్నారు. గాలి దుమారాలకు విద్యుత్ వైర్లు తెగిపడతాయని కరెంటు స్తంభాలు విద్యుత్ వైర్లను నేరుగా తాకరాదని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ మహళలు, వృద్ధులు, చిన్నపిల్లలు బయట ప్రదేశాలు మొత్తం బురదమయమై ఉంటుంది . జారి పడిపోయే ప్రమాదం ఉంది. వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా జాగ్రత్తగా వెళ్లాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదు. అత్యవసర పనులు ఉంటే మాత్రమే జాగ్రత్తగా వెళ్లి త్వరగా ముగించుకొని రావాలన్నారు. వర్షాలు ముగిసే వరకు మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్న రైతులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొని పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో వచ్చే సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సంవత్సరం వరుసగా వర్షాలు కురుస్తున్నందున పత్తిలో 8 నుండి 12 శాతం తేమ ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని కోరారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలకు మార్కెటింగ్ సంచాలకురాలు శ్రీమతి లక్ష్మీబాయి మొక్క జొన్న కొనుగోలులో వచ్చే సమస్యలకు శ్రీ విష్ణువర్ధన్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ మార్క్ ఫెడ్ వారు సమాధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీ జాన్ వెస్లీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, సమత, శరణ్య, సాయి ప్రసన్న వివిధ గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు



## శ్రీగిరి వెంకటేశ్వర టెంపుల్ లో భక్తుల పూజలు

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్ ):**



సికింద్రాబాద్ శ్రీనివాస్‌నగర్ లోని శ్రీగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జీర్ణోద్ధరణ పూర్వక మహా సంప్రోక్షణ, అష్టబంధన మహా కుంభభిషేకంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. యాగశాల ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, ప్రాతరారాధన, అర్చన, సాయంకాలం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. ఈవో రాజేశ్ కుమార్, కమిటీ అధ్యక్షుడు బసవరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టి.వేణుగోపాల్ రావు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై అనుచిత ప్రవర్తన కేసు



- **మానవ హక్కుల కమిషన్ లో అడ్వకేట్ రామారావు ఫిర్యాదు**
- **జనగాం పోలీసులపై ఎఫ్ఐఆర్**

**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్ ) :**

గతంలో జనగాం సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తించిన రఘుపతి, ఎస్ఐ తిరుపతి లపై న్యాయవాద దంపతులు గద్దల అమృత్రావు, కవితలతో అనుచిత ప్రవర్తన చేసిన ఘటనకు సంబంధించి జనగాం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మానేని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (కేసు నంబర్ HRC 3330/2025) విచారణ జరిపి, ఎస్ఐ రఘుపతి, తిరుపతిలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.కమిషన్ ఆదేశాల మేరకు జనగాం పి.ఎస్లో బిఎన్ఎస్ చట్టం లోని సెక్షన్లు 115(2), 126(2), 351(2), 79 R/W 3(5) కింద ఎఫ్ఐఆర్ నంబర్ 521/2024 నమోదు చేశారు. విచారణాధికారిగా స్టేషన్ ఘనపూర్ ఏసీపీని నియమించారు.ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తీవ్రంగా స్పందించి నిరసనలు తెలిపారు. కమిషన్ ఆదేశాల ప్రకారం వరంగల్ పోలీస్ కమిషనర్ నివేదిక సమర్పించగా, తదుపరి విచారణను డిసెంబర్ 3కి వాయిదా వేసింది.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- **గజ్వేల్ ఏ ఏం సి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**
- **ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు బుదవారం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశానుసారం జూబ్లిహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని,నవీన్ యాదవ్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు ఖాయామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

- **ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం**

**ఖమ్మం,అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్):**

మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్,సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు,ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు,పూర్ణ, ఉపేందర్,సాయి,హుస్సేన్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% శాతంరిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి





- **బీఎస్పీ దుబ్బాక మండల నాయకులు మ్యాదరి నర్సింలు మద్దతు.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 29 ప్రతినిధి**

దుబ్బాక పట్టణ కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బీసీల 42% శాతంరిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ బీసీల కోసం ఎల్లప్పుడు నీలిరంగు జెండా తల్లిలా పనిచేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు నవంబర్ 1 నాడు జరిగే బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలుకై ఇందిరా పార్కులో మహా ధర్నా బిసిల రిజర్వేషన్ అమలు చేసే వరకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగా ఉంటుంది.ఇచ్చే వరకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షుడు. బండ నర్సింలు (సిద్ధార్థ పులే),బి ఎస్ పి మండల నాయకులు మ్యాదరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

- **15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు.**
- **అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్.**
- **కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు.**
- **ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం.**
- **పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు.**
- **మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్.**

**కరీంనగర్,అక్టోబర్ 29 (సిద్దిపేట పవర్):**



పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్& మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్&మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.







ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 29(సిద్దిపేట పవర్):**

జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చెవులు శుభ్రం చేసుకుంటున్నారా..
# ఇలా ట్రై చేయండి

చెవులు మన శరీరంలో అత్యంత సున్నితమైవి. చెవులు శుభ్రంగా ఉంచుకోవడం కోసం చాలా మంది చాలా సార్లు అగ్గిపుల్ల లేదా పలుచని చెక్కతో శుభ్రం చేస్తుంటారు. ఇది సంక్రమణ ప్రమాదాన్ని పెంచుతుంది. చెవికి సంబంధించిన పెద్ద సమస్య ఉండవచ్చు. వైద్యుల ప్రకారం, ప్రజలు కొన్ని సాధారణ ఇంటి నివారణలను అనుసరించడం ద్వారా ఇంట్లో వారి చెవులను సురక్షితంగా శుభ్రం చేసుకోవచ్చు.



చెవులు శుభ్రం చేసేటపుడు ఎప్పడూ పదునైన వస్తువులను ఉపయోగించవద్దన్నారు. ఇది అంతర్గత చెవి గాయానికి కారణం కావచ్చు. పూర్వకాలంలో, ప్రజలు తమ చెవుల్లో కొన్ని చుక్కల ఆవాల నూనె వేసి చెవులను శుభ్రం చేసుకునేవారు. ఇలా చేయడం వల్ల చెవిలోని మురికిని తొలగించడం సులభం అవుతుంది. డిస్టిల్డ్ వాటర్ తో చెవులను కూడా శుభ్రం చేయవచ్చని కొంతమంది వైద్యులు సూచిస్తుంటారు. సమాన మొత్తంలో హైడ్రోజన్ పెరాక్సైడ్, స్వేదనజలం కలపండి. ఇప్పుడు ఈ ద్రావణంలో కాటన్ బడ్ ముక్కను ముంచి చెవిలో ఉంచి, చెవి లోపలికి చేరేలా తలను కొన్ని సార్లు వంచాలి. ఒకటి నుండి రెండు నిమిషాల తర్వాత, మీ తలను నిటారుగా చేసి, కాటన్ బడ్ లోని మరొక భాగంతో చెవిని శుభ్రద చేయండి.





అలోవెరా చర్మ సంరక్షణకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చర్మం చికాకును తగ్గించడం, మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. అలోవెరా జెల్ ముఖంపై అప్లై చేయడం ద్వారా తాజాదనం, గ్లో పెరుగుతుంది. అయితే పచ్చి కలబంద జెల్ అందరికీ పడదు. ఈ జెల్‌ని డైరెక్ట్‌గా అప్లై చేయడం వల్ల కొందరికి సమస్యలు పెరుగుతాయి. నేరుగా ముఖంపై అప్లై చేయడం వల్ల దుష్ప్రభావాలు ఏర్పడవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం...

# కలబంధ డైరెక్టుగా వాడాలంటే
# కొన్ని సూచనలు..

కలబందలో ఉండే లాటెక్స్ కొంతమందికి చర్మంపై అలెర్జీకి కారణమవుతుంది. అలోవెరా జెల్‌ను అలాగే అప్లై చేయడం వల్ల ముఖంపై దురద, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు మీ చర్మంపై కనిపిస్తే.. వెంటనే ఉపయోగించడం మానేయండి. పచ్చి కలబందలో కొన్ని సహజ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి సున్నితమైన చర్మంపై చికాకును కలిగిస్తాయి. దీన్ని నేరుగా అప్లై చేయడం వల్ల చర్మంపై కొద్దిగా మంట లేదా కుట్టిన అనుభూతిని కలిగిస్తుంది. అలోవెరా జెల్‌ను అప్లై చేయడం వల్ల బలమైన సూర్యకాంతిలో చర్మంపై చికాకు లేదా ఎరుపును కలుగుతుంది. వడదెబ్బకు గురయ్యే అవకాశం పెరుగుతుంది. కొందరికి అలోవెరా జెల్‌ని పదే పదే చర్మంపై అప్లై చేయడం వల్ల తేమ పోతుంది.జెల్‌ను ముఖానికి ఎక్కువసేపు ఉంచితే మాత్రం చర్మం బాగా పొడిబారుతుంది. దీనివల్ల చర్మం మండుతున్న అనుభూతి కలుగుతుంది. అందుకే డైరెక్ట్ గా మొక్క నుంచి తీసిన కలబంద జెల్ ను వాడటానికి బదులుగా పలుచగా ఉన్న మార్కెట్ లో దొరికే కలబంద జెల్ ను వాడటం మంచిది. లేదా దాంట్లో అందుచేత వీలైతే కలబందకు రోజ్ వాటర్, టొమాటో రసం లేదా శెనగపిండి కలిపి అప్లై చేయండి.






# తులసి ఆకులతో
# దంతాలు మిల మిల

దంతాలు ముఖ సౌందర్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. పళ్ళు తెల్లగా ముత్యాల్లా మెరిసిపోవాలని చాలా మంది కోరుకుంటారు. దంతాలు తెల్లగా మెరిసిపోతే మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అదే పళ్ళు పాచి పట్టి పసుపు రంగులోకి మారితే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది. అందరిలో ఉన్నప్పుడు నవ్వడానికి చాలా తంటాలు పడాల్సి ఉంటుంది. ఈ రోజుల్లో చాలా మంది దంతాలు పాచి పట్టి పసుపు రంగులోకి మారిపోతాయి. పళ్లు తోమే విషయంలో బద్ధకం, ఎప్పుడూ పడితే అప్పుడు తినడం, కెఫీన్ ఉండే డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం, సిగరెట్లు ఎక్కువగా తాగడం వల్ల దంతాలు పసుపు రంగులోకి మారతాయి.

ఇంకొందరు రోజూ రెండు పూటలా బ్రష్ చేస్తారు. కానీ, వారి పళ్ళు కూడా పసుపు రంగులోకి మారతాయి. ఇక, ఈ సమస్యలు ఉంటే చాలా మంది దంత వైద్యుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తారు. వేల రూపాయల్లో ఖర్చుపెడతారు. మీరు కూడా పసుపు దంతాలతో ఇబ్బంది పడుతుంటే.. వాటి తెల్లగా మార్చే సహజ ఇంటి చిట్కాలు ఉన్నాయి. కొన్ని సహజ పదార్థాలు, పెరట్లో దొరికే ఆకులు దంతాల పసుపు రంగును తగ్గిస్తాయి.

ఎన్నో పోషకాలు ఉంటాయి. తులసి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, క్రిమినాశక మూలకాలు ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాకి ఎంతో మేలు చేస్తాయి. తులసి ఆకుల్ని నమలడం వల్ల దంతాల్ని శుభ్రంగా ఉంచుకోవచ్చు. చిగుళ్ల ఆరోగ్యం కోసం తులసి ఆకుల్ని నమలాలి. తులసి ఆకులు నమలడం ద్వారా దంతాల పాచి కూడా వదిలించుకోవచ్చు.



5-6 తులసి ఆకులను నీటితో కడిగి శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత, ఆకులను నెమ్మదిగా నమలండి. తులసి ఆకుల నమలడం ద్వారా అందులో యాంటీ బ్యాక్టీరియల్, క్రిమినాశక మూలకాలు నోటిలోని బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. తులసి ఆకుల్ని నమిలి తినవచ్చు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల దంతాలపై పసుపు రంగు తగ్గిపోతుంది.